విషయము నం. 117 :

ఆర్.సి.నెం.1950/76-పాన్1.

విషయము :- విశాఖ నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్‌లో ట్రాఫిక్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ - రూ.45,000/- ఎస్కలేషన్ కాస్టు క్రింద ఇవ్వు గురించి. గుర్తి

---

విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ 1981వ సంవత్సరములో విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్‌లో ట్రాఫిక్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ స్టడీ చేపట్టడమైనది. ఈ విషయమును బెంగుళూర్ లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ మేనేజిమెంట్, ప్రొఫెసర్ కె.ఎస్.పిళ్ళై గారికి అప్పగించడము జరిగినది.

ప్రొఫెసర్ కె.ఎస్.పిళ్ళై, ఐ.ఐ.ఎమ్., బెంగుళూర్, వారి ఉత్తరము తే 16-1-86 పైన చెప్పిన ట్రాఫిక్ మరియు ట్రాన్స్‌పోర్టేషను స్టడీ గూర్చి మొత్తం రూ.45,000/- ఎస్కలేషన కాస్టు క్రింద యివ్వవలెనని కోరియున్నారు. ప్రొఫెసర్ కె.ఎస్.పిళ్ళై గారి కోరికను పరిశీలించి నగరాభివృద్ధి సంస్థ తీర్మానము నెం.45, తే 1-6-86 లో రూ.20,850/- ఎస్కలేషన్ కాస్టు క్రింద, ప్రొఫెసర్ పిళ్ళై గారికి చెల్లించుటకు ఆమోదించడమైనది.

కాని ప్రొఫెసర్ పిళ్ళై గారి ఉత్తరము తే 20-9-86దిన మరల కోరిన రూ.50,000/-ల ఎస్కలేషన్ పూర్తి మొత్తమును తిరిగి చెల్లించవలెనని కోరియున్నారు. ఎందుచేతనని అనగా వారు గత నాల్గు సంవత్సరములుగా, ప్రాజెక్టు నడుపుచున్నారు, దానికి సంబంధమైన ఖర్చులు చేసి యున్నారు. కనుక ఈ ప్రాజెక్టును పూర్తిచేయుటకు కనీసము రూ.50,000/- ఇచ్చిన చాల కష్టము అగునని తెలియపరచిరి. ఈ విషయమై ప్రొ.పిళ్ళైగారు 20-09-1986దిన గత ఉపాధ్యక్షులవారితో సంభాషణ జరిగినది.

ప్రొ.కె.ఎస్.పిళ్ళైగారు తెలియపరిచిన కారణముల దృష్ట్యా మరియు రీజినల్ మాస్టర ప్లాన్ కొరకు అత్యవసరమై యున్నది. ట్రాఫిక్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ స్టడీ, మాస్టర్ ప్లాన్ తయారీగా కలుపు దృష్ట్యా, ప్రొ.పిళ్ళై గారి కోరికను పరిశీలించి,

యింకా వుంది.

ప్రోత్సాహకముగా రూ.45,000/- (రూపాయలు నలభై ఐదు వేలు మాత్రం)
మిగిలిన కాంట్రాక్టరులకు యిమ్మని, ఉపాధ్యక్షులు వారు సమర్పించిరి. ఈ విషయమును
ప్రొఫెసర్ పెళ్ళె గారికి, ఈ కార్యాలయ లేఖ నెం.1950/76-పాచ్1, తే 22-9-86దీన
తెలియచేయడము జరిగినది.

కనుక ఉపాధ్యక్షుల వారు తీసుకొనిన చర్యను, నగరాభివృద్ధి సంస్థ సభ వారు
సిద్ధం పరచవలెనని కోరడమైనది.

117.